**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ పి.నవీన్ రావు**

**రిట్ పిటిషన్ సంఖ్యలు. 33462 & 34419-2013**

**ఉమ్మడి ఉత్తర్వు:**

రెండు రిట్ పిటిషన్లులలోని దరఖాస్తుదారుల గౌరవ న్యాయవాదిశ్రీ.ఎస్.ఎం.సుభాన్, డబ్ల్యు.పి.నెంబర్.33462/2013లోని ఎపి.ఎస్.ఆర్.టి.సి. గౌరవ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ పి.దుర్గా ప్రసాద్ మరియు డబ్ల్యు.పి.నెంబర్.34419/2013 లోని టి.ఎస్.ఆర్.టి.సి. గౌరవ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ బి.మయూర్ రెడ్డిలు వాదనలు వినినాము.

**డబ్ల్యు.పి.నెంబర్. 33462/2013 :**

2. పొన్నూర్ డిపోలో కంట్రోలర్ గా పని చేయుచున్నపిటిషనర్ తండ్రి తేది.12-11-1998లో ఒక ప్రమాదంలో మరణించినారు.తన తల్లితోపాటు పిటిషనర్ ఉద్యోగము కొరకు తేది.10-04-2010లో దరఖాస్తు చేసెను.తాను అంగవైకల్యము కలవాడినని, డిగ్రీ పాసైనాడని, మరియు కంప్యూటర్ పరిజ్ఞానము కల్గియున్నాడని పిటిషనర్ క్లెయిమ్ చేసెను.పిటిషనర్ అదనపు ఆర్థిక లబ్ధిని తీసుకొనుటకు తిరస్కరించెను, మరియు ఉపాధిని కల్పించమని గట్టిగా కోరెను.ఇంతకు ముందు, పిటిషనర్ వేసియున్న డబ్ల్యు.పి.నెంబర్.22152/2013లో, పిటిషనర్, జి.ఓ.ఎం.ఎస్.నెం.2/2013 నందలి ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారముగా పరిశీలించవల్సినదిగా మధ్యంతర ఉత్తర్వు ఇవ్వబడినది.ఇందులో, సవాలు చేయబడుతున్న తేది.21-09-2013, ఉత్తర్వు ద్వారా, దరఖాస్తు

దారునికి 100% అంగవైకల్యమున్నదను కారణముపై, బ్రెడ్ విన్నర్ స్కీమ్ (బి.డబ్ల్యు.ఎస్) క్రింద ఉపాధి కల్పన దరఖాస్తుదారుని క్లెయిమ్ తిరస్కరించబడినది. మరియు అందువలన, కండక్టర్, మరియు డ్రైవరు ఉద్యోగము చేయుటకు అర్హుడు కాదు.

3. వైకల్యమున్న వ్యక్తులకు కల్పించబడిన రిజర్వేషను ప్రకారము, దరఖాస్తుదారుడు అంగవైకల్యము కలవాడై నందున, అతనికి నియమకాము ఇవ్వవల్సిఉందని, దరఖాస్తు దారుని గౌరవ న్యాయవాది వాదించెను. జూనియర్ అసిస్టెంట్ గా నియామకమునకు దరఖాస్తుదారుడు అర్హుడని, మరియు అటువంటి ఉద్యోగము అతనికి కల్పించవల్సి యుండునని, గౌరవ న్యాయవాది యొక్క వాదనలోని సారాంశము .దరఖాస్తు దారుని కుటుంబము పేద పరిస్థితిలో ఉన్నారని మరియు వారికి ఉపాది తప్పనిసరిగా అవసరము.

4. 2010 సంవత్సరములో దరఖాస్తు సమర్పించుటకు ప్రతివాదులు ఒప్పుకొనలేదు.కౌంటరుకు వాగ్మూలము ప్రకారము, కోర్టు ఉత్తర్వు ప్రతిని జత చేయుచూ, తేది. 29-07-2013లో మొదటి సారి దరఖాస్తు చేయబడినది. దరఖాస్తు దారుడు 100% అంగవైకల్యము కల్గియుండినట్లు కనుగొనబడుట వలన, డ్రైవరుగా గాని లేక కండక్టరుగా గాని ఉపాధి కల్పించబడదు.ఆ ప్రకారముగా, అతని వాదన తిరస్కరించబడింది.రికార్డు ట్రెసర్/ బుక్కింగ్ క్లర్క్/ అన్నౌసర్ ఉద్యోగ నియామకమునకు, బ్రెడ్ విన్నర్ స్కీమ్ క్రింద ఎటువంటి ఏర్పాటు లేదని, ఇంకా ప్రతివాదన చేయబడినది.

**డబ్ల్యు.పి.నెంబర్.34419/2013**:

5. దరఖాస్తు దారుని తండ్రి,అసిస్టెంట్ డిపో క్లర్క్ గా పని చేయుచుండగా, 10-12-1991లో చనిపోయెను.17-04-1993లో కారుణ్య కారణములపై నియామకము కొరకు నివేదన చేయబడినది.అతను క్లర్క్ పోస్టులో తాత్కాలిక ఎంపిక చేయబడి మరియు వైద్య పరీక్ష చేయబడినాడు.ఆ తరువాత, తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడలేదు.దీని వలన వ్యధితుడైన దరఖాస్తుదారుడు డబ్ల్యు.పి.నెంబరు.11489/2001 దాఖలు చేసెను.సంబంధిత ఆసుపత్రిలో హాజరు కమ్మని మరియు ఫిట్నెస్ సర్టిఫికట్ పొందవల్సిందని, ఈ న్యాయస్థానము దరఖాస్తుదారుని ఆదేశించుచూ రిట్ పిటిషన్ ను పరిష్కరించెను ,మరియు దరఖాస్తుదారుడు వికలాంగుడు కనుక, దయా దృష్టితో పరిశీలించవలెనని,తదుపరిగా ఆదేశించెను.ఏ ఉద్యోగములోను అతనిని నియమించుటకు విఫలమైనందు వలన, దరఖాస్తు దారుడు డబ్ల్యు.పి.నెంబరు.19348/2004ను దాఖలు చేశారు.. ఈ న్యాయస్థానము 08-11-2004 ఉత్తర్వు ద్వారా, బ్రెడ్ విన్నర్ స్కీమ్ క్రింద అతని కేసును పరిశీలించమని రీజినల్ మేనేజరుకు ఆదేశమిచ్చెను.దరఖాస్తుదారుడు ఇంటర్వ్యూ కు పిలువబడెను మరియు తేదీ.30-12-2004, ఉత్తర్వు ద్వారా,అతని కూడికాలు తొలగించబడుట వలన, క్లీనర్ పోస్టుకు అతను అర్హుడు కాదని, తెలియచేయబడెను.

6. దరఖాస్తుదారుడు, బ్రెడ్ విన్నర్ స్కీమ్ క్రింద శ్రామికగా ఎంపిక కాబడినట్లు, మరియు వైద్య పరీక్షకు లోబడి యుండునని, ప్రతివాద ప్రమాణ పత్రములో ప్రతివాదులు నొక్కి చెప్పినారు.అతను

పరీక్షించబడి, మరియు ఎపి.ఎస్.ఆర్.టి.సి., తార్నాకా హాస్పిటల్ చే అతని కూడి కాలు మోకాలు వరకు తొలగించబడుట వలన క్లీనర్ ఉద్యోగమునకు అర్హుడు కాదని ప్రకటించబడినది.తనకు కృత్రిమ కాలు ఇవ్వబడినదని పేర్కొనుచూ, దరఖాస్తు దారునిచే, మరలా వైద్య పరీక్ష కొరకు ఒక అభ్యర్ధన చేయబడినది.రీజినల్ మేనేజర్ యొక్క తేది.29-03-2005 లేఖ ద్వారా, మరలా, వైద్య పరీక్ష కొరకు హాజరు కావలెనని అతను కోరబడెను, కానీ, తన తేది.12-11-2005 లేఖ ద్వారా, తార్నాకా ఎపి.ఎస్.ఆర్.టి.సి., సీనియర్ మెడికల్ ఆఫీసర్ దరఖాస్తు దారుడు వైద్య పరీక్ష కొరకు హాజరు కాలేదని తెలియపర్చెను.

7. దరఖాస్తుదారుని తల్లి కూడా చనిపోయెనని అతనికి వేరే జీవనోపాధి లేదని, తను నిరుద్యోగిగా బ్రతుకుతున్నట్లు, తను వివాహితుడైనాడని, పిల్లలు కలిగారనియు, పిటిషనరు గౌరవ న్యాయవాది పేర్కొనెను.ఏ అనుకూలమైన ఉద్యోగము కొరకైనా పరిగణించుట కొరకు, తేది.10-04-2004న నివేదన చేసెనని, ఆయన పేర్కొనెను.పిటిషనర్ ప్రకారము అతను డిగ్రీ ఉత్తీర్ణుడై మరియు కంప్యూటర్ లో పరిజ్ఞానము కల్గియున్నాడు.గౌరవ న్యాయవాదిప్రకారం, బ్రెడ్ విన్నర్ పథకాన్ని తిరిగి ప్రవేశ పెట్టబడిన తరువాత పిటిషనర్ ను పరిగణించవల్సియున్నది. వికలాంగులకు ఉపాధి కల్పనకు అవకాశము 23 స్థానములను గుర్తించుచూ తేది.31-03-1997న కార్పోరేషన్ ప్రకటన జారీ చేసెను, అందువలన, పిటిషనర్ ని వాటిలో ఏదో ఒక స్థానంలో తీసుకొన వల్సినది.

8. బ్రెడ్ విన్నర్ స్కీమ్ క్రింద, వారు వికలాంగులు అను కారణముపై, డ్రైవరు, కండక్టర్, శ్రామిక, మరియు పోలీసు కానిస్టేబులు నియామకములు కాకుండా, ఏ ఇతర ఉద్యోగమునకు, దరఖాస్తుదారులు, ఉద్యోగమును హక్కుగా కోరుటకు అర్హులై ఉన్నారా అనునది పరిశీలనాంశము.

9. ప్రత్యర్థి వివాదాలను గ్రహించుటకు ముందు సామర్థ్యము గల వ్యక్తులతో సమానముగా అంగవైకల్యము గల వ్యక్తుల సమాన హక్కుల కొరకు పోరాట చరిత్రను మరియు అంతర్జాతీయ సంస్థలు మరియు కేంద్ర ప్రభుత్వము చేపట్టిన వికలాంగుల హక్కుల పరిరక్షణను చేపట్టిన చర్యలు గురించి విచారించుట అవసరము.

10. పుట్టుకతోనే వికలాంగులు లేదా జీవిత కాలంలో వైకల్యం పొందిన వ్యక్తులు ఉన్నారు.అటువంటి వైకల్యము వలన ఇతరులపై వారు ఆధారపడుట ఎక్కువగా ఉండును. ఒక వికలాంగుడు నిర్లక్ష్యింపబడును/ అమర్యాదగా వ్యవరించబడును మరియు సామాన్యులను ఇవ్వబడు అదే సంరక్షణ మరియు ప్రేమ వారికి ఇచ్చుటలేదు.చాలా సందర్భాలలో, వారి ప్రాధమిక సదుపాయములన పట్టించుకొనరు.భారత రాజ్యాంగం వారికి ఇచ్చిన అన్ని హక్కులు మరియు భద్రతా విధానాలకు కూడా అర్హత ఉన్న వ్యక్తులకు ఇది సమానమైన చికిత్స. "ప్రశంసించబడనిది వికలాంగులు కూడా ఆర్టికల్స్ 14,16 మరియు 21 యొక్క ఆదేశానికి సమానంగా అర్హులు.తగిన మరియు గౌరవ ప్రదమైన జీవితమునకు వారు హక్కు కలిగియున్నారు.వారి హక్కులను కాపాడుటకు మరియు నిలబెట్టుటకు ప్రభుత్వము మరియు ప్రభుత్వ సాధనములు తప్పక కృషి చేయాలి.

11. ఈ చెడు ఆదరణ /నిర్లక్ష్యములు సర్వసామాన్యమైన అసాధారణ ఘటన. ప్రపంచం మొత్తము మీద, ఒక విధమైన సంరక్షణ మరియు చేయూత సాధించుటకు చాలా ఉద్యమములు సాగించబడినవి బీజింగ్ 1992 ప్రకటనలు రూపములో ఫలితములు వచ్చినవి.ఈ ప్రకటనలో ఇండియా కూడా సంతకము చేసినది. భారతదేశం యొక్క నిబద్ధత ప్రకారం, వికలాంగుల వ్యక్తులు ( సమాన అవకాశములు, హక్కుల సంరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యము) చట్టము, 1995 రూపొందించబడినది.

12. సమాన భాగస్వామ్యం, భద్రతలు మరియు చట్టం యొక్క అన్ని ఇతర లక్ష్యాలను నిర్ధారించడానికి ఒక యంత్రాంగాన్ని అందించడానికి ఈ చట్టం ఉద్దేశించబడింది.విద్య, ఉపాధి మరియు సామాజిక జీవితమునకు సంబంధించిన భద్రతలతో చట్టం వ్యవహరించుచున్నది.

13. అయితే, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం తేదీ 13.12.2006 న వికలాంగుల హక్కుల సదస్సులో తీర్మానాన్ని ఆమోదించింది. తేదీ.01.10.2007 న భారతదేశం ఈ సమావేశాన్ని ఆమోదించింది.ఈ సమావేశంతేదీ 03.05.2008 నుండి ఈ ఏర్పాటు అమల్లోకి వచ్చింది.

14. వైకల్యము అనునది పరిణామ క్రమములోని భావన మరియు వైకల్యము కల వ్యక్తుల మధ్య స్పందనల నుండి అసామర్ధ్యతగా ఫలించును మరియు ఇతరులతోపాటు సమానముగా పూర్తి మరియు ,సమర్ధవంతమైన భాగస్వామ్య వైఖరికి సంబంధించి మరియు పరిసరముల వివక్షతలు నిరోధించునని సమావేశము గుర్తించెను.

15. సమావేశములోని కొన్ని ముఖ్య నిబంధనలు క్రింద చేర్చబడినవి:

**పీఠిక:**

ప్రస్తుత సమావేశమునకు సభ్యదేశములు

(ఎ) నుండి (డి) ఎక్స్ఎక్స్

(ఇ) వైకల్యము అనునది పరిణామ క్రమములోని భావన మరియు వైకల్యము కల వ్యక్తుల మధ్య స్పందనల నుండి అసమర్ధ్యతగా ఫలించును మరియు ఇతరులతో పాటు సమానముగా పూర్తి మరియు సమర్ధవంతమైన భాగస్వామ్య వైఖరికి సంబంధించి మరియు పరిసరముల వివక్షతలు నిరోధించునని సమావేశము గుర్తించెను.

...........

(హెచ్) వైకల్యము ఆధారముగా ఏ వ్యక్తికి విరుద్ధముగా వివక్ష అనునది మానవుని స్వాభావిక గౌరవము మరియు విలువ అతిక్రమణ అని కూడా గుర్తించుచూ,

(ఐ) వైకల్యము ఉన్న వ్యక్తుల యొక్క వైవిధ్యాన్ని కూడా గుర్తించుచూ,

(జె) ఎక్కువ ఆసరా కోరు వారితో పాటు వికలాంగులందరి మానవహక్కులను ప్రోత్సహించడము మరియు వారి రక్షణ కొరకు అవశ్యకతను గుర్తించుచూ,

(కె) అనేకమైన ఈ సాధనములు మరియు బాధ్యతలు వహించుట ఉన్నప్పటికీ వికలాంగులు సమాజములోని సమాన సభ్యులుగా వారి భాగస్వామ్యము విషయంలో కొనసాగుతున్న వివక్షతలు ఎదుర్కొనుట మరియు ప్రపంచములో అన్ని చోట్లా మానవ హక్కుల ఉల్లంఘనలపై అడ్డంకులను ఎదుర్కొంటున్నారు.

**నిబంధన –2**

వైకల్యము కారణముపై వివక్ష అనగా, ఏవిధమైన తారతమ్యము, బహిష్కరణ, అసమర్థ్యము కారణముగా నిషేధము, వేరుగా గుర్తించు, మరియు రాజకీయ ఆర్థిక, సామాజిక,సాంస్కృతిక, పౌర లేక ఇతర రంగములలో ఇతరులతో సమానముగా అన్ని మానవ హక్కులు మరియు ప్రాథమికస్వేచ్ఛ, అనుభవించుట మరియు వినియోగించుచుటను బలహీనపర్చు లేక

రద్దు చేయు లబ్ధి లేక ప్రభావము చూపుట, అన్ని విధములు వివక్షణ, సంజసమైన సర్దుబాటు నిరాకరించుటతో పాటు కలిగియుండును. అన్ని విధములు వివక్షణలు, సంజసమైన వసతి నిరాకరించుటతో పాటు కలిగియుండును.

అవసరమగు మరియు సరియైన మార్పు మరియు దిద్దుబాటు వ్యత్యాసమైన లేక అనవసరమైన భారముమోపకుండుట, ప్రత్యేక సందర్భములో ఎక్కడ అవసరమో, వైకల్యముకల వ్యక్తుల, అందరితోపాటు సమానతతో అన్ని మానవ హక్కు లు మరియు ప్రాథమిక స్వేచ్ఛలు వినియోగములో అనుభవించుటను నిశ్చిత పరుచుకొనుట అనగా సంజసమైన వసతి.

**నిబంధన–4**

1. వైకల్యము కారణముగా ఏవిధమైన వివక్ష లేకుండా, వికలాంగులందరికి , అన్ని మానవ హక్కుల మరియు ప్రాథమిక స్వేచ్ఛ సంపూర్ణ సాకారము మరియు ప్రోత్సాహములను నిశ్చితపరుచుటకు. ఈ దిశగా, దేశ సభ్యులు బాధ్యత వహించినారు.

(ఎ) ప్రస్తుత సదస్సులో గుర్తించిన హక్కుల అమలుకు తగిన అన్ని శాసన, పరిపాలన మరియు ఇతర చర్యలను చేపట్టుటకు.

(బి) దివ్యాంగులపై వివక్ష చూపే, అమలులోని చట్టాలు, నిబంధనలు ఆచార వ్యవహారాలు సవరించుట లేదా రద్దు చేయుట వంటి చర్యలు తీసుకొనుట.

**నిబంధన–27: పని మరియు ఉపాధి**:

1. వికలాంగులను పని చేసే హక్కును, ఇతరులలో సమాన ప్రాతిపదికన సభ్య దేశాలు గుర్తించినాయి. కార్మిక మార్కెట్ లో, స్వేచ్ఛగా ఎన్నుకోబడిన లేదా అంగీకరించబడిన బహిరంగ పని వాతావరణములో, పని ద్వారా జీవించే అవకాశము పొందే హక్కు ఇందులో ఉన్నది,అంగవైకల్యమున్న వ్యక్తులను ఇది కలుపుమనుచు మరియు అందుబాటులో ఉండును. శాసనము ద్వారా,ఉద్యోగ నిర్వహణ సందర్భములో వైకల్యము పొందిన వారితో సహ కొన్ని చర్యలు చేపట్టుట ద్వారా.

(ఎ) అన్ని రకముల నియామకములును సంబంధించు అన్ని విషయములు, నియామక షరతులు, నియామకములు మరియు ఉపాధి కల్పన, ఉపాధి కొనసాగింపు, వృత్తి పురోగతి మరియు సురక్షిత మరియు ఆరోగ్య ప్రదమైన పని పరిస్థితులు విషయంలో వైకల్యము ఆధారముగా వివక్షను నిరోధించుట.

(బి) ఇతరులతోపాటు సమానతా ఆధారముగా న్యాయమైన, అనుకూల పని పరిస్థితులు, సమాన అవకాశములతో పాటు మరియు పనికి సరిపడా వేతనము, సురక్షిత మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణము వేధింపుల నుండి రక్షణ మరియు సమస్యల నుండి పరిష్కారము వంటివి, వైకల్యము గల వ్యక్తుల హక్కులను కాపాడవలెను.

16. భారత ప్రభుత్వం 1995 చట్టం యొక్క పని తీరును సమగ్రంగా సమీక్షించినది మరియు ఐక్యరాజ్య సమితి సమావేశం, చట్టం 1995ను "వికలాంగుల హక్కుల చట్టం, 2016 (చట్టం 2016)" భర్తీ చేసినది.ఈ చట్టం వివిధ అంశాలపై గణనీయమైన మార్పులను తీసుకువచ్చింది.వైకల్యము యొక్క నిర్వచనము విస్తరించబడింది మరియు అదనముగా సదుపాయాన్ని జోడించినదిఎటువంటి అవరోధము లేకుండా, సామర్థ్యము గల వ్యక్తి నిర్వహించ గల జీవితములోని అన్ని కార్యకలాపములను వికలాంగులు పూర్తి భాగస్వామ్యము నిర్ధారించుటకు ఈ ప్రయత్నము మరియు జీవితములోని అన్ని అంశములలోను వికలాంగులను వివక్షత చూపరాదు.

17. ఈ 2016 చట్టము ఈ క్రింది లక్ష్యాలను సాధించుటే లక్ష్యంగా పెట్టుకొనినది:

i. పంతొమ్మిది పేర్కొన్న వైకల్యాలు నిర్వచించబడెను.

ii. వైకల్యము కల వ్యక్తులు సమానత్వ హక్కు, గౌరవ ప్రదమైన జీవితము, తన లేక ఆమె యొక్క సమగ్రత మొదలగు, ఇతరులతో సమానత్వ వంటి అనేక హక్కులను అనుభవించుచున్నారు.

iii. ప్రభుత్వము యొక్క కర్తవ్యములు మరియు బాధ్యతలు వివరణగా చెప్పబడినవి.

iv. ప్రభుత్వ నిధులతో నడపబడు అన్ని విద్యా సంస్థలలోను వికలాంగ బాలలను సమగ్ర విద్య అందించవలెను.

v. వికలాంగులను ఆర్థిక ఆధారము ఏర్పాటును జాతీయ నిధి ప్రతిపాదించబడినది.

vi. కేంద్రం మరియు రాష్ట్ర సలహా సంఘముల ద్వారా విధాన రూపకల్పనలో లబ్ధిదారుల భాగస్వామ్యం.

vii. ప్రతీ సంస్థలో ఉద్యోగముల ఖాళీలను వ్యక్తులు లేక తరగతికి చెందిన నిర్ధిష్ట ప్రమాణములో వైకల్యము కల వారికి రిజర్వేషను ప్రస్తుత 3 శాతం నుండి 5 శాతం, కు పెంపుదల మరియు ఉన్నత విద్యాలయాలలోనిర్ధిష్ట ప్రమాణములో వైకల్యమున్న విద్యార్థులకు సీట్లులో రిజర్వేషను.

viii. వికలాంగుల చీఫ్ కమీషనరు మరియు రాష్ట్ర కమీషనరు స్థానములో, ప్రతిపాదిత చట్టము యొక్క అమలు పర్యవేక్షణకు, కష్ట నివారణ యంత్రాంగముగా నిర్వర్తించుటకు జాతీయ కమీషను మరియు రాష్ట్ర కమీషను ఏర్పాటు చేయుట.

ix. నిర్ధిష్ట వైకల్యముల ధృవీకరణ పత్రముల జారీ కొరకు కేంద్ర ప్రభుత్వము మార్గదర్శకములు ఇవ్వవలెను.

x. వికలాంగులపై చేసిన వ్యక్తుల నేరములపై జరిమానాలు మరియు.

xi. విచారణ కొరకు, సెషన్సు కోర్టును ప్రత్యేక కోర్టుగా, ప్రతి జిల్లాలోను రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేయవలెను.

18. చట్టము లేక దానిమినహాయింపు (ఉపాధి కోసం దావాను తిరస్కరించడం) చట్టబద్ధమైన లక్ష్యాన్ని సాధించుటకు తగిన మార్గమని, సంబంధిత అధికారి చూపితే తప్ప చట్టము, 2016లోని సెక్షన్ 3, వైకల్యము కారణముగా వివక్షను నిషేధించును.ఈ విభాగాన్ని చట్టం, 2016 లోని సెక్షన్ 20 కు అనుగుణంగా చదవాలి.సెక్షన్ 20 చాప్టర్ 20లో చేర్చబడినది. చాప్టర్ 4 నైపుణ్య అభివృద్ధి

మరియు ఉపాధి కల్పనతో వ్యవహరించును.ఉపాధి కల్పనకు సంబంధించు విషయములోను, వికలాంగునితో వివక్ష పాటించు ఏ ప్రభుత్వ సంస్థను, సెక్షన్ 20 నిషేధించును ఈ చట్టములోని నిబంధనలు నుండి ఆర్.టి.సి.కి మినహింపబడలేదు మరియు చట్టము, 2016 నిబంధనలకుకట్టుబడి ఉంటుంది.

19. ప్రశ్నలో ఉన్న అంశము చట్టము యొక్క కూర్పునకు సంబంధించి పరిశీలన అవసరము.

20. కారుణ్య నియామక పథకము మాజీ ఉద్యోగి యొక్క కుటుంబ సభ్యులను ఆదుకొనుటకు చేయబడిన సాంఘిక సంక్షేమ చర్య మరియు పోషకుని ఆకస్మికముగా కోల్పోయి, మాజీ ఉద్యోగి కుటుంబ సభ్యులను ఆర్థిక ఇబ్బందులోనికి మరియు బాధలోనికి నెట్టివేయబడి నుండి అధిగమించి కాపాడును ఏది ఏమైనా ఉమ్మడి కార్పొరేషన్ యొక్క ఆర్థిక పరిమితులు దృష్ట్యా పథకం రద్దు చేయబడినది.ఏదేమైనా, సంయుక్త కార్పొరేషన్ యొక్క ఆర్థిక పరిమితుల కారణంగా, పథకం పంపిణీ చేయబడింది.కానీ, ఆర్థికస్థితి పునర్విచారణ మీదట,ఉద్యోగము సంఘముల కోరిక మీదట 2013 సంవత్సరంలో ఈ పథకం ఉమ్మడి కార్పొరేషన్ తిరిగి ప్రవేశపెట్టినది మరియు విభజన తదుపరి రెండు రాష్ట్రములు కొనసాగించినవి.పోషకుడిని కోల్పోయిన కుటుంబసభ్యుల జీవనోపాధి కల్పించుట ఈ పథకము యొక్క లక్ష్యము. ఈ కుటుంబ పోషకుడు పథకము క్రింద ఉద్యోగము ఇచ్చుట లేక ఉద్యోగము బదులుగా ఎక్కువ మొత్తముగా ధన సహాయము అందిస్తున్నాయి. ఈ కుటుంబ పోషకుడు

పథకము క్రింద, డ్రైవరు,కండక్టర్, మరియు శ్రామిక ఉద్యోగము మాత్రము తెలంగాణా కార్పోరేషను అదనముగా కానిస్టేబుల్ ఉద్యోగము ఆంధ్ర ప్రదేశ్ కార్పోరేషన్ ఇచ్చుచున్నది.ఈ ఉద్యోగములు వికలాంగులు అర్హులు కారని ప్రకటించబడినది.

21. ఒక వికలాంగునకు తన కుటుంబము యొక్క, ఎక్కువ ప్రత్యేకముగా తన తల్లి దండ్రుల సహాయము అవసరము. వికలాంగ కుటుంబ సభ్యునకు కుటుంబములోని పోషకుని అవసరము ఎక్కువ.ఏ ఇతర వ్యక్తి కన్నా,కుటుంబ పోషకుడు లేనిచో, వికలాంగుడు ఎక్కువ బాధ పొందును.అతని ఆధార వ్యవస్థను కోల్పోతాడు మరియు క్రుంగిపోతాడు. ఏపనినైనా చేసి, సమర్ధత కల వ్యక్తికి జీవనం కొనసాగించుటకు కనీసం వీలగును; కనీసం ఏదో ఒక ఉపాధి పొందుటకు జీవనం గడువుటకు కష్టము కాదు.వికలాంగుల విషయములో ఉపాధి పొందుట/సంపాదన సమర్ధతలు చాలా అరుదు మరియు వైకల్యము త్రీవమైన ఎడల, బ్రతుకు తెరువు కొరకు ఏదో ఒక వృత్తిని పొందు సమస్య అస్పష్టంగా ఉండును.

22. సమాన గౌరవము కొరకు పోరాటము యొక్క పరిమాణ క్రమము, బీజింగ్ ప్రకటన, ఐక్యరాజ్య సమితి సమావేశము, మరియు భారత పార్లమెంట్ చట్టము తీసుకురావాల్సిన అవశ్యకత, భిన్నమైన సమర్ధత కల వ్యక్తులకు సామాజిక మద్ధతు అగాధములో ఉన్నట్లు చూపును వాస్తవానికి, వారిలో చాలా మందికి వారి కుటుంబము నుండి కూడా మద్ధతు పొందుట లేదు.వాస్తవానికి, వారిలో

చాలా మందికి వారి కుటుంబము నుండి కూడా మద్ధతు పొందుట లేదు.జీవితంలో అన్ని రంగాలలోను, భిన్నమైన సామర్ధ్యత కల వ్యక్తులు పట్ట వివక్షతో కూడిన వ్యవహారము కారణముగా శాసనపరమైన జోక్యము అవశ్యకమైనది. అందు వలన, వారు, బి.డబ్ల్యు.ఎస్. పథకముల క్రింద, ఉపాధి పొందుటకు వారు హెచ్చు అర్హమైన ఆశ్రితులు ఇంకా, వారికి ఇవ్వచూపిన మొత్తము చాలా స్వల్పము మరియు వికలాంగులకు జీవనోపాధి ఇవ్వజాలదు. అతను తన జీవితకాల ఆధారము ఆయనకు అవసరము లేక తను ఉపాధి పొందు వరకు.

23. కార్పోరేషన్ మాజీ ఉద్యోగులపై ఆధారపడియున్న మరణించిన ఉద్యోగి యొక్క ఆశ్రితులు కూడా వికలాంగుల హక్కులను పరిష్కారము కొరకు నిబంధనలు చేసినప్పుడే బి.డబ్ల్యు.ఎస్. యొక్క లక్ష్యము సాధించినట్లు చెప్పవచ్చును. ప్రతివాది కార్పోరేషన్లు ఈ సమస్యను పరిష్కరించుటలో ఒకటిగా విఫలమైనాయి మరియు వారి హక్కులను యాంత్రికంగా తిరస్కరించినాయి, ఈ రిట్ పిటిషన్లును ఏ ఇతర రిట్ లాగా వ్యతిరేకించినాయి.

24. బి.డబ్ల్యు.ఎస్. క్రింద వరుసగా ¾తరగతి ఉద్యోగాలు కోసమే ఎందుకు కేటాయించబడినాయనే దానిపై ఎటువంటి కారణములు ఇవ్వబడలేదు. ఏది ఏమైనా, సాధారణ పరిస్థితులలో, ఈ పథకం క్రింద సామర్ధ్యము గల ఇతర అందరికీ మరియు ఏవిధమైన వైకల్యము వలన బాధితులు కాని, ఈ తరగతి ఉపాధి కొరకు ఏర్పాటు, సమర్ధనీయము కావచ్చును ప్రతివాది

సంస్థలలోని ఇతర వర్గాల పోస్టులకు ఉపాధి కల్పించడానికి ఈ కోర్టు ముందు చట్టబద్ధమైన ఆంక్షలు విధించబడలేదు.ఉన్నత స్థాయి లో, వికలాంగ ఆశ్రితుల హక్కులపై, మరియు గుర్తించబడిన తరగతికి చెందిన ఉద్యోగములపై, చైతన్యవంతమైన నిర్ణయము చేయబడలేదు.సంస్థ యొక్క సజావైన నిర్వహణ కొరకు, స్థాయి గుమాస్తా మరియు చివరి స్థాయి తరగతిలోను అనేక ఇతర ఉద్యోగములు ఉన్నాయి.ఈ పథకము క్రింద ప్రస్తుతం ప్రకటించబడిన ఉద్యోగము స్వభావ రీత్యా, వైకల్యముతో బాధ పడుతున్న వ్యక్తులు చేపట్టలేరు.ఇది వారి ముఖం మీద తలుపు మూసుకుంటుంది.

25. 1992 బీజింగ్ ప్రకటనపై భారతదేశం సంతకం చేసినది మరియు భిన్నముగా సామర్ధ్యము గల వ్యక్తుల ఉపాధి కల్పనను, భారత పార్లమెంట్ 1995 చట్టము చేసినది.భిన్నముగా సామర్ధ్యము కల వ్యక్తులకు ప్రతివాది కార్పొరేషన్ లో వివిధ తరగతి ఉద్యోగములలో 3% రిజర్వేషన్ చేయబడినది. అందువలన, భిన్నముగా సామర్ధ్యము గల వ్యక్తులచే భర్తీ చేయబడవల్సిన అవసరము కల తరగతుల అనేక ఖాళీలు ఉండి వుండవలెను.దాని క్రియాత్మక అవసరాలకు సంబంధించి, ఎముకల వికలాంగులను నియమించగల 60 వర్గాల ఉద్యోగాలను కార్పొరేషన్ గుర్తించింది.ఎముకల వైకల్యము కలవారిని నియమించదగిన ఖాళీలను పేర్కొనుచూ తేదీ. 31-03-1997 ప్రకటన నెంబర్.ఆర్3/331(14)92-హెచ్ఆర్డి ద్వారా జాబితా జారీ చేయబడినది.జాబితా సాంకేతిక విభాగములోను మరియు పరిపాలన శాఖలోను నియామకము లున్నవి.ఈ ఉద్యోగములన్నింటిలోను విభిన్న సామర్ధ్యమున్న వ్యక్తుల కనుకూలంగా రిజర్వేషన్ సూత్రాన్నివర్తింప చేయవలెను. 2016

చట్టము ప్రకారము రిజర్వేషన్ మూడు శాతము మించి పెంచవల్సియున్నది. అందువలన, గుర్తించబడిన తరగతిలో చాలా ఖాళీలు ఉండాలి.ఏదిఏమైనా, విభిన్న సామర్థ్యం గల వ్యక్తుల భర్తీ చేయవల్సిన ఖాళీలు లేవు అనునది ప్రతివాది కార్పోరేషన్ కేసు కాదు.

26. కారుణ్య ప్రాతిపదిపై, ఒక వ్యక్తి ఉపాధిని కోరు హక్కును కల్గియుండరనునది వాస్తవము కారుణ్య నియామకం సాధారణ నియామక పద్ధతికి మినహాయింపు కావడం, అటువంటి నియామకం కోసం దావా ఇరుకైనదిగా మరియు యజమాని రూపొందించిన పథకం యొక్క పారామితులలో పరిగణించాలి.సాంఘిక సంక్షేమ చర్యగా, చనిపోయిన ఉద్యోగిపై ఆధారపడు వారి ఉపాధి నిబంధనలును యజమాని గుర్తించుటలో ఏ వివాదము లేదు. కారుణ్య ప్రాతిపదిపై, ఒక వ్యక్తి ఉపాధిని కోరు హక్కును కల్గియుండరనునది వాస్తవము సాధారణ నియామక పద్ధతికి, కారుణ్య నియమకము అసాధారణమైనది, అటువంటి నియామకములు సంకుచితము గాను యజమాన్యముచే సూత్రీకరించబడిన పాతకములోని పరిమితులులో ఉండవలెను. మృతుడైన ఉద్యోగి కుటుంబ సభ్యులను ఉపాధి కల్పించవల్సిన అవసరమును, యజమానులు గుర్తించినప్పటికీ, తెలంగాణా కార్పోరేషన్ కండక్టర్, డ్రైవరు మరియు శ్రామిక పోస్టులను, మరియు అదనంగా కానిస్టేబుల్ పోస్టులను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషనులు ,పరిమితం చేయుట ద్వారా, చనిపోయిన ఉద్యోగి యొక్క విభిన్న సామర్థ్యము కల ఆశ్రితులను బి.డబ్ల్యు.ఎస్. తలుపులు మూసి వేయబడినవి. చనిపోయిన ఉద్యోగిపై ఆధారపడు వారి ఉపాధి నిబంధనలును యజమాని గుర్తించుటలో ఏ వివాదము లేదు. పైన

పేర్కొన్నట్లుగా, విభిన్న సామర్థ్యము గల వ్యక్తులను అతని కుటుంబ సభ్యులు బలపర్చు వ్యవస్థ మొత్తము జీవితానికి అవసరము మరియు వైకల్యము పెరిగిన కొద్ది, ఆధారపడుట ఎక్కువగును. అందువలన, అటువంటి వ్యక్తులపై పోషకుడిని కోల్పోవుట చాలా తీవ్రముగా ఉండును.

27. చేతిలో ఉన్న రెండు కేసులలోనూ, ఉపాధి కల్పన కొరకు మృతి చెందిన ఉద్యోగి ఆధారపడిన వాది హక్కు గుర్తించబడినది, మరియు ఇద్దరు పిటిషనర్లు ఉపాధి కల్పన కొరకు గుర్తింపబడినారు, కానీ, వారి శారీరక వైకల్యము కారణము పై ఉపాధి నిరాకరించబడినది. విభిన్న సామర్థ్యము గల వ్యక్తులను నియమించవీలున్న 62 పోస్టులను, అందులో 60 పోస్టులను ఎముకల వైకల్యము కలవారి కొరకు, కార్పోరేషన్ గుర్తించి ఉండగా, రెండు ప్రతివాది కార్పోరేషన్లు ఆ క్రమంలో గుర్తించిన ¾ తరగతుల పోస్టులలో, న్యాయముగా పిటిషనర్లు ఉపాధి కల్పనకు క్లెయిమ్ వారి శారీరక వైకల్యము కారణముగా పిటిషనుర్లు తగిన వారు కాదని తిరస్కరించుటలో, ఎటువంటి న్యాయము లేదు. 2016 చట్టములోని నిబంధనలు ప్రతివాది–కార్పొరేషన్లు బద్దులు, సాధారణముగా , బి.డబ్ల్యు.ఎస్. క్రింద ఇవ్వబడు పోస్టులను నిర్వహించుటకు పిటిషనర్లును అర్హత లేనందున, రాజ్యాంగ నిబంధనలు మరియు చట్టము, 2016 యొక్క ఆదేశ ఉల్లంఘనకు ఆధారము లేదు.

28. వైకల్యము కారణముగా ఏ వ్యక్తిపైనా వివక్షచూపుట, స్వభావిక వ్యక్తిత్వము, మానవ మాత్రుడిగా గౌరవము, ఆత్మాభిమానముల ఉల్లంఘున.అతని ప్రాధమిక హక్కు మరియు మానవ

హక్కును ఉల్లంఘించును.వికలాంగులను కారణముగా, పిటిషనర్లను ఉపాధి కల్పించకపోవుట, చట్టము ముందు సమానత్వము, చట్టముల సమాన పరిరక్షణ, అను రాజ్యాంగ ఆదేశములను శారీరక వైకల్యము కారణముగా వివక్షతో వ్యవహరించుటతో సమానము, బీజింగ్ ప్రకటన మరియు వికలాంగులపై ఐక్యరాజ్యసమితి సమావేశమునకు, మరియు 2016 చట్టము ఆదేశమునకు ఉల్లంఘన. సాంకేతిక పురోభివృద్ధి మరియు ఆధునిక ఉపకరణముల లభించుట వలన, విభిన్న సామర్ధ్యము గల వ్యక్తులకు అందుబాటులో లేని వృత్తి లేదని ఈ దశలో పేర్కొనుట సముచితము.

29. ఈ సందర్భములో, న్యాయమూర్తి జె.కె.మధుర్ మెమోరియల్ లెక్చరర్(2005)3ఎస్.సి.సి. జె-1): తో ప్రచురితమైన న్యాయమూర్తి *ఎస్.బి.సిన్హా యొక్క పరిశీలనలను గమనించుట* సముచితము :

> "పి.డబ్ల్యు.డిల ***పట్ల ప్రజల మనస్తత్వాన్నిమార్చాల్సిన అవసరమున్నది. హెన్రీ వార్డుల జూనియర్ మాటలలో, "... అక్కడ వికలాంగులు లేరు.మానవ హక్కులకు ప్రత్యామ్నాయముగా ఉండుననేది లేదు, ఏ గౌరవములు ఏ ఖ్యాతి, ఏ పింఛను, ఏ సబ్సిడీ కూడా అందరితో పాటు, స్వేచ్ఛాయుత, మరియు బహిరంగ పోటీలో, హుందాగా పని చేయాలను కోరికను భర్తీ చేయలేవు."***

30. న్యాయమూర్తి సిన్హా తన *ముగింపు వ్యాఖ్యలలో* గమనించినారు:

" చట్టపరమైన అంచనాలు, న్యాయపరమైన ఉచ్చారణాలు, మరియు రాజ్యాంగ ప్రాధ్యానతలు అవశ్యతను మాత్రమే విపులీకరించినాయి. ఎందుకనగా చట్టాలు మాత్రమే సమైక్యతను హామీనివ్వవు.ఇక్కడ ఎటువంటి కఠిన విధాన నిర్ణయాలు గాని, లేక కార్యాచరణ ప్రణాళిక గాని, ఏవిధముగా మరియు ఎలా చట్టములలోని నిబంధనలు అమలు చేయుటపై లేవు. విశేషమేమిటంటే, పాలసీల ఖర్చును అంచనా వేయడానికి ఆర్థిక ప్రభావ అంచనా కూడా లేదు.

అంతేకాక, సమస్యలు వైకల్యము కల వ్యక్తిలో ఉండవని గుర్తించాల్సిన అవసరమున్నది, కానీ అవి నిర్మాణములోని పద్ధతులు మరియు వైఖరులు, ఫలితమే, ఒక వ్యక్తిని సామర్థ్యములను వినియోగించుట నుండి నిరోధించును.

"సామాజిక ఆవిష్కరణకు" సమయాసన్నమైనది అనగా పి.డబ్ల్యు.డిలను, సదరణీకరించుట, సమైక్యము చేయు, సమానత్వము, కలుపుకొనుట.పునరుద్ధీకరణ, పునరావాస కల్పన, మరియు గౌరవప్రదమైన భాగ్యస్వామ్య మద్దతు,పి.డబ్ల్యు.డిలను జానస్రవంతిలోనికి తిరిగి తెచ్చుటకు అవసరము."

31. బి.డబ్ల్యు.ఎస్. క్రింద మరణించిన ఉద్యోగుల యొక్క విభిన్న సామర్థ్యం గల ఆశ్రితుల హక్కులను పరిగణించుటకు తగిన నిబంధనలు చేయకపోవుట అధికారమును ఏక పక్షముగా ఉపయోగించుట .వికలాంగుల హక్కులను పరిష్కరించు విధానమునకు కోర్టులు విచారం వ్యక్త పర్చినవి.అత్యున్నత స్థాయిలోసమస్య పట్ల మనకు పెట్టినట్లు కనుపించుట లేదు. మరియు చట్టబద్ధమైన ఆదేశములను మరియు అంతర్జాతీయ ఒప్పందాలను లక్ష్యపెట్టకుండా, అటువంటి

వ్యక్తుల హక్కులను యాంత్రికముగా తిరస్కరించు చున్నారు.పైన పేర్కొన్నబడిన న్యాయమూర్తి ఎస్.బి.సిన్హా యొక్క వ్యాఖ్యలు ప్రతివాది-కార్పోరేషనుకు సరిగా వర్తిస్థాయి.ప్రతివాది కార్పొరేషన్లు మనస్సును మార్చాల్సిన అవసరం ఉంది.

32. డబ్ల్యు.పి.నెం.34419/2013లో 26 సంవత్సరముల క్రిందట, 1991లో కుటుంబ పోషకుడు మృతి చెందినాడు.సాధారణముగా, అటువంటి పాతబడిన క్లెయిములలో, ఉపాధి కల్పనకు ఎటువంటి ఆదేశములు ఇవ్వబడవు ఏమైనప్పటికీ కారణము పై , కేసులోని వాస్తవములు రిట్ పిటిషన్ తిరస్కరించుటకు అధికార మివ్వదు కారుణ్య నియామకము కొరకు తన క్లెయిమ్ ను పరిగణించకపోవుట వలన వ్యధితుడై పిటిషనర్ ఇంతకు ముందు డబ్ల్యు.పి.నెం. 11489/2001 ను దాఖలు చేసెను.తేది.25-02-2002 ఉత్తర్వు ద్వారా, పిటిషనరు క్లెయిమ్ ను దయతో పరిష్కరించ వలేనను ఆదేశముతో డబ్ల్యు.పి. పరిష్కరించబడెను. తేది.20-03-2002నాటి తన నివేదిక ను పరిశీలించుటలో క్రియశూన్యత వలన వ్యధితుడైన పిటిషనరు డబ్ల్యు.పి.నెం.19348/2004 దాఖలు చేసెను.పిటిషనరు క్లెయిమును పరిగణలోనికి తీసుకొనవలెనని ఆదేశించుచూతేదీ.26-10-2004 నాటి ఉత్తర్వు ద్వారా రిట్ పిటిషను పరిష్కరించబడినది.క్లెయిమ్ పరిగణించబడినది, మరియు పిటిషనరు క్లీనరు ఉద్యోగమునకు ఎంపిక చేయబడినాడు. కానీ, అతని కుడికాలు మోకాలు పై భాగము వరకు తీసివేయబడినదను కారణముపై తేది.30-12-2004 నాటి ఉత్తర్వుల ద్వారా అతని క్లెయిము తిరస్కరించబడినది.ఈలోగా, కారుణ్య నియామకములపై నిషేధం విధించబడినది, 2013లో

మాత్రమే పునరుద్ధరించబడినది.పిటిషనరు వైకల్యముచే బాధపడుచున్నాడు.బి.డబ్ల్యు.ఎస్ పునరుద్ధరించబడిన తదుపరి, తేది.01-01-1998 తరువాత చనిపోయిన ఉద్యోగుల, కుటుంబ సభ్యుల నుండి, ఉపాధి కల్పన కొరకు క్లెయిములు పరిగణించబడుతున్నవి. ఈ విశేషమైన వాస్తవములకు సంబంధించి, జాప్యము మరియు అశ్రద్ధ వంటి కారణములపై డబ్ల్యు.పి.నెం.34419/2013లోని పిటిషనరు క్లెయిమ్ త్రోసిపుచ్చజాలము.

33. రిట్ పిటిషన్లు అనుమతించబడినది.బ్రెడ్ విన్నర్ స్కీమ్ క్రింద, వారి అర్హత మరియు సామర్ధ్యము ప్రకారము, డ్రైవరు కండక్టర్, శ్రామిక, మరియు కానీ కానిస్టేబుల్, వంటి ఉద్యోగములు కాకుండా, ఏ ఇతర ఉద్యోగముకైనా, ఉపాధి కల్పన కొరకు పిటిషనర్ల క్లెయిమును పరిగణనలోనికి తీసుకొనవలెనని, ప్రతివాదులు ఆదేశించబడినారు.ఈ ఉత్తర్వు కాపీని అందిన రెండు నెలల కాలము లోపల అటువంటి పరిశీలన చేయబడవలెను.

ఈ రిట్ పిటిషన్లలో ఏ ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి ముగించబడును. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**న్యాయమూర్తి పి. నవీన్ రావు**

తేదీ: 01.06.2017